క్లుప్తంగా

అనుచిత వ్యాఖ్యలు అమానుషం

సత్యవేడు: రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ప్రభాకర్‌రెడ్డిపై గుంతకల్లు ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు చేయడం అమానుషమని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్దన్ మండిపడ్డారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల పక్షాన పోరాటం సాగిస్తున్న ప్రభాకర్ రెడ్డిని ఫోన్‌లో అసభ్యంగా దూషించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జోక్యం చేసుకుని ప్రభాకర్‌రెడ్డికి ఎమ్మెల్యేతో క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు.

ఏఎంసీ చైర్మన్‌గా జ్యోతి



బుచ్చినాయుడుకండ్రిగ: బీఎన్ కండ్రిగ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మావిళ్లపల్లె జ్యోతి నియమితులయ్యారు. శుక్రవారం ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జ్యోతి టీడీపీ మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు సతీమణి కావడం గమనార్హం. ఆమె మాట్లాడుతూ రైతుల అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి



ఉమాపతి (ఫైల్)

నాగలాపురం: స్థానిక తూర్పు దళితవాడ వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఉమాపతి(29 అనే యువకుడు శుక్రవారం రేణిగుంటలోని ఓ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని స్వగ్రామం వేంబాక్కం తరలించారు. మృతుడి తండ్రి వేలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సునీల్ తెలిపారు.

తాగునీటి బోరు మోటారుకు మరమ్మతులు



బోరు మోటార్‌కు మరమ్మతులు చేయిస్తున్న సర్పంచ్ మోహన ప్రియ

ఏర్పేడు: మండలంలోని ఎండి పుత్తూరు పంచాయతీ కైనగడ్డలో తాగునీటి మోటారు రెండు రోజుల క్రితం తుప్పుపట్టి మరమ్మతులకు గురి కావడంతో శుక్రవారం విషయం తెలుసుకున్న సర్పంచ్ కందాటి మోహనప్రియ కొత్త పైపులను తెప్పించి మెకానిక్‌తో మరమ్మతులు చేయించారు. ఆ ప్రాంత ప్రజలకు మంచినీటి సమస్యను తీర్చారు. దీంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

కిషోర్ కుమార్‌కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

శ్రీకాళహస్తి: మండలంలోని ముచ్చివోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న పట్టణానికి చెందిన పసుపులేటి కిషోర్ కుమార్ జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా శుక్రవారం కచ్చపి ఆడిటోరియంలో అవార్డు అందుకున్నారు.



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కిషోర్

స్వచ్ఛాంధ్ర ఇదేనా బాబూ..!

పల్లెలు మురికి కూపాలుగా మారుతుంటే, ప్రభుత్వం మాత్రం స్వచ్ఛాంధ్ర పేరుతో గొప్పలు చెప్పుకుంటోంది. మండల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక గ్రామంలో అతిసార వ్యాప్తి చెంది 40 మంది ఆస్పత్రి పాలై, అందులో ఇద్దరు మృతి చెందారు. అయినా కూడా పాలకులు, అధికారుల్లో చలనం రాకపోవడం గమనార్హం. మండలంలోని గుత్తివారిపల్లిలో డయేరియా సోకి ఇద్దరు మృతి చెంది పలువురు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారన్న వార్తతో ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. పల్లెల్లో ఎక్కడ చూసినా మురికి నీటి గుంటలు, చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. కాలువలు లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి వస్తోంది. -రేణిగుంట



రేణిగుంట పాంచాలి నగర్‌లో వీధుల్లో చెత్త



రేణిగుంట బుగ్గ వీధి చివర్లోని మురుగు గుంట



బిస్మిల్లా నగర్‌లోని నివాసాల మధ్య మురుగు గుంట







తారకరామనగర్ లోని మురుగునీటి గుంటలు, పాంచాలి నగర్ చివర్లో ఉన్న పాచి పట్టిన మురుగునీటి గుంట





అన్నా స్వామి పల్లెలో నివాసాల మధ్య మురుగు గుంట, గుత్తివారిపల్లిలో వీధుల్లో మురుగునీరు,

డ్రైనేజీ లేదు



మా పంచాయతీలో వీధి కాలువల సమస్య దీర్ఘకాలంగా ఉంది. ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది. డయేరియాకు గల కారణం ఇంకా అధికారులు చెప్పలేదు. గ్రామస్తులంతా తీవ్ర భయాందోళనలో ఉన్నారు.

-మంజుల, సర్పంచ్, గుత్తివారి పల్లి, రేణిగుంట

నాయకులు కనుమరుగు



గ్రామంలో వాంతులు విరేచనాలతో అందరూ ఇబ్బందులు పడుతుంటే టీడీపీ నాయకులు కనపడలేదు. పంచాయతీకి చెందిన టీడీపీ నేత కారు దిగకుండా వెళ్లిపోయాడు. ప్రజలు ఇబ్బందుల్లో ఉండేటప్పుడు నాయకులు రాకుండా ఫొటోలు తీసుకునే దానికి మాత్రం ముందుంటారు.

– సుబ్రమణ్యం, గుత్తివారి పల్లి

అధికారుల వైఫల్యమే..



పంచాయతీ అధికారులు ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం, గ్రామాల్లో శానిటేషన్ చేయించడంలో పూర్తిగా వైఫల్యం చెందారు. ఇబ్బంది కలిగితే పరిగెడుతున్న అధికారులు, ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోలేదు. ఇప్పటికైనా అధికారులు అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేసి ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలి.

– హరినాథ్, సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి, రేణిగుంట

అక్కుర్తి సర్పంచ్‌కి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

శ్రీకాళహస్తి: అక్కుర్తి సర్పంచ్ మల్లం కృష్ణయ్యను శనివారం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. అనారోగ్యం కారణంగా ఇటీవల ఆస్పత్రిలో చికిత్స తీసుకుని ఇంటికి చేరుకున్న ఆయన్ను కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తాటిపర్తి శంకర్‌రెడ్డి, ఎంపీటీసీ ప్రభాకర్, ఉడమలపాలు సర్పంచ్ మనోహర్, మంగళపురి సర్పంచ్ రవిశేఖర్, నాయకులు శివ, శ్యామ్, రమేష్, సుబ్బయ్య, బాలసుబ్రమణ్యం, ప్రభాకర్, పట్టాభి, మురుగయ్య, వీరయ్య, పోలయ్య, హేమంత్, ప్రకాష్‌నాయుడు, రాజీవ్‌గాంధీ, నాగరాజు, దేవి పాల్గొన్నారు.



మల్లం కృష్ణయ్యను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

ఘనంగా అవనాక్షమ్మ గ్రామోత్సవం

నారాయణవనం: మండలంలోని సముదాయంలో అవనాక్షమ్మ ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన శుక్రవారం రాత్రి అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం పెద్దసంఖ్యలో మహిళలు పొంగళ్లు పొంగించి నైవేద్యం సమర్పించారు. సాయంత్రం అమ్మవారు మహిషాసురమర్ధినిగా పుష్ప పల్లకిపై ఊరేగారు. సముదాయం, నారాయణవనం, కీళగరం గ్రామాల్లో విహరించారు. డిప్యూటీ ఈఓ నాగరత్న, ఏఈఓ రవి, సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయ అధికారి నాగరాజు, ఆర్జితం అధికారి భరత్ పర్యవేక్షించారు.



ఊరేగుతున్న అమ్మవారు

ముక్కంటి సేవలో ప్రముఖులు

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం వేర్వేరు సమయాల్లో పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గున్ను అనుపమ చక్రవర్తి, యూనియన్ బ్యాంకు మాజీ ఎండీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కుమారి మనిమేకలై కుటుంబ సమేతంగా దర్శించుకున్న వారిలో ఉన్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.



ఆలయం వద్ద పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుమప చక్రవర్తి

మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి



సర్టిఫికెట్లు అందుకున్న మహిళలు

శ్రీకాళహస్తి: మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని స్వయం ఉపాధితో ఆర్థిక పరిపుష్టి సాధించాలని సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా వెంకటేశ్వరరావు తెలిపారు. సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం ఆధ్వర్యంలో టైలరింగ్ అండ్ ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు టీచర్స్ డే సందర్భంగా సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు బాలాజీ, సంస్థ సభ్యులు అనిల్‌కుమార్, కోలా సంగీతారావు, విజయలక్ష్మి, వరలక్ష్మి, ప్రసాద్ మునిరత్నం నాయుడు, చెంచయ్య, రమణరెడ్డి, వంశీ యాదవ్, హమీద్, జానకి పాల్గొన్నారు

గుడిమల్లం ఆలయం రేపు మూసివేత

ఏర్పేడు: మండలంలోని గుడిమల్లంలో వెలసిన శ్రీ ఆనందవల్లీదేవి సమేత పరుశురామేశ్వర స్వామి ఆలయాన్ని చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు మూసివేస్తున్నట్లు ఆలయ ఈవో రామచంద్రా రెడ్డి తెలిపారు. ఈ నెల 8న సోమవారం ఉదయం ప్రత్యేక అభిషేక పూజలు చేసి మళ్లీ ఆలయాన్ని తెరుస్తామన్నారు. భక్తులు సహకరించాలని ఆయన కోరారు.

పశువులకు టీకాలతోనే వ్యాధులు దూరం

ఏర్పేడు: పశువులు సీజనల్ వ్యాధులకు గురి కాకుండా టీకాలను వేయించాలని ఎండి పుత్తూరు పశు వైద్యాధికారి శిల్పారెడ్డి కోరారు. జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని ఎండీ పుత్తూరు, చెల్లూరు గ్రామాల్లో శుక్రవారం పశువ్యాధులు, టీకాల ఆవశ్యకతపై రైతులకు అవగాహన కల్పించారు. పిడుదుల మందు పిచికారీ చేయించారు. కార్యక్రమంలో ఆత్మ ఏటీఎం భార్గవి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పవన్ కుమార్, చంద్రశేఖర్, వాణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పశువైద్యాధికారి డాక్టర్ శిల్పా రెడ్డి

ప్రమాదకరంగా రహదారి

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని వీఎస్ పురం పంచాయతీ వేణుగోపాలపురానికి ఇటీవల పల్లె పండుగ కింద సీసీ రోడ్డు నిర్మించారు. అయితే ఇరువైపులా మట్టి తోలకపోవడంతో ఈ మార్గం ప్రమాదకంగా మారింది. రూ.8లక్షలు వెచ్చించి నిర్మించిన రోడ్డుకు పక్కన మట్టి తోలి చదును చేయలేదు. దీంతో ఈ రహదారిలో గత ఆరునెలలుగా పలువురు వాహనదారులు ప్రమాదాల బారిన పడ్డారు. దీనిపై పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం నేత చిట్టిబోయిన కిరణ్‌యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు.



కింద పడిపోయిన ద్విచక్రవాహనదారుడు

కలుషిత నీటితో ప్రబలిన విష జ్వరాలు





చుక్కలనిడిగల్లులో నిల్వ ఉన్న నీరు, బోరు చుట్టూ నిల్వ ఉన్న మురుగునీరు

శ్రీకాళహస్తి: మండలంలో చుక్కల నిడిగల్లు గ్రామ పంచాయతీలో మూడు నెలలుగా రాములవారి మందిరం వద్ద నీళ్లు నిలవండి దోమలు విజృంభిస్తున్నాయి. స్వర్ణముఖి నది నుంచి మంచి నీళ్ల ట్యాంకుకు అక్కడి నుంచి కొళాయిలకు సరఫరా అవుతుంది. ఎల్లంగుడి పడమటి భాగాన పైప్ లైన్ లీకేజీ ఆ నీళ్లు కలుషితమవుతున్నాయి. ఈ విషయం పంచాయతీ సెక్రటరీకి పలుసార్లు చెప్పినప్పటికీ ఆయన పట్టించుకోలేదని స్థానికు తెలిపారు.

వేడుకగా ఊంజల్ సేవ

నారాయణవనం: పద్మావతీ సమేత కల్యాణవేంకటేశ్వ రాలయంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి వేడుకగా ఊంజల్ సేవ నిర్వహించారు. అనంతరం తిరుచ్చి వాహనంపై పద్మావతీదేవిని కొలువుదీర్చి ఊరేగించారు. ఆలయ అధికారి నాగరాజు, ఆర్జితం అధికారి భరత్, అర్చకుడు నరసింహభట్టాచార్య ఏర్పాట్లను పర్యవేక్షంచారు.



వైభవంగా ప్రదోష పూజలు

నాగలాపురం: మండలంలోని సురుటుపల్లిలో వెలసిన సర్వమంగళాదేవి సమేత శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం వైభవంగా ప్రదోష పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకుడు కార్తికేశన్ గురుక్కల్ ఆలయంలోని నందీశ్వరునికి, వాల్మీకీశ్వరస్వామి వారికి ఏక కాలంలో పూజలు చేశారు. శ్రీనివాస మిల్క్ డైరీ ఎండీ వాసుదేవనాయుడు, కుటుంభసభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఈఓ పి.లత, సిబ్బంది పరంధామరెడ్డి ఏర్పాట్లను పర్యావేక్షించారు.



నందీశ్వరునికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

శ్రీకాళహస్తి: పట్టణంలోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం, వెంకటాద్రి, గోపాల్, భువనేశ్వరి, సురేష్ బాబు, పీడీ చంద్రశేఖర్, రామదాసు, ఉదయ్ కుమార్, మునిరాజా, సుధాకర్ పాల్గొన్నారు. తొట్టంబేడు ఎంఈవో-2 భాస్కర్‌ను ఆయన శిష్యబృందం ఘనంగా సత్కరించింది. సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, సుశీల, రాష్ట్రోపాధ్యాయ సంఘం తిరుపతి జిల్లా అదనపు కార్యదర్శి దేవేంద్ర, ఎస్టీయూ సంయుక్త అధ్యక్షులు మద్దూరు లక్ష్మయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి రాధ్ధ గోపి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని సుజుకి షోరూం యాజమాన్యం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాడేటి రవి, జనమాల గురవయ్య, శివ, ధనంజయులు, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ దిక్సూచి గురువు

తొట్టంబేడు: మంచి సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుడు దిక్సూచిగా నిలుస్తున్నారని యూటీఎఫ్ శ్రీకాళహస్తి డివిజన్ కన్వీనర్ సీ.వెంకటకృష్ణ పేర్కొన్నారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో శుక్రవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు జయప్రకాష్, ముద్దు కృష్ణ, రవీంద్రా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నటరాజన్, విజయ్ భాస్కర్, పుష్పలత, వాసవీ లత, సుమతి, మార్టిన్, సంబంధం శెట్టి, లక్ష్మీ ప్రసాద్, విజయరాణిని ఘనంగా సత్కరించారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, కార్యవర్గ సభ్యురాలు డి.నిర్మల, రామచంద్రయ్య, హేమాంభరదరరావు, సూర్యప్రకాష్, జీ. శ్రీనివాసులు, మధు, మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి: స్కిమ్స్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళులు

రేణిగుంట: పట్టణంలోని ఆషా స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ సంస్థ ముఖ్య సలహాదారులు అమ్ములు రాజు, ధనంజయ నాయుడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఉత్తమ పురస్కారం

సత్యవేడు/బుచ్చినాయుడుకండ్రిగ/నాగలాపురం/నారాయణవనం: తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో శుక్రవారం జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యవేడు నియోజకవర్గంలోని పలువురు టీచర్లు, విద్యాశాఖ అధికారులు అవార్డులు అందుకున్నారు. సత్యవేడు మండలం ఇరుగుళం జెడ్పా ఉన్నత పాఠశాల హెచ్ఎం పి.చినబాబు, బీఎన్ కండ్రిగ ఎంఈఓ రవీంద్రనాథ్, నాగలాపురం మండలం టీపీ కోట ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, నారాయణవనం మండలం పాలమంగళం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు గోపి తదితరులు పురస్కారం పొందారు. కలెక్టర్ వెంకటేశ్వర్, డీఈఓ కేవీఎస్ కుమార్ చేతులమీదుగా అవార్డులు అందుకున్నారు.









కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న చినబాబు, వెంకటరమణ, గోపి, ఎంఈఓ రవీంద్రనాథ్

మహిళలకు ముగ్గుల పోటీలు

శ్రీకాళహస్తి: పట్టణంలోని రోటరీ క్లబ్‌లో యూత్ యాక్టివిటీస్ ఆధ్వర్యంలో మహిళలు, విద్యార్థినులకు ముగ్గులు, పాటల పోటీలను శుక్రవారం నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కృష్ణకుమార్, ప్రెసిడెంట్ పార్థసారథి, కార్యదర్శి సుధాకర్, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



ముగ్గులు వేస్తున్న మహిళలు

ఆశా జిల్లా కార్యవర్గం ఎన్నిక

తొట్టంబేడు: సీఐటీయూ అనుబంధ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా పి.లక్ష్మీ, ప్రధాన కార్యదర్శిగా ఎం.కవిత, కోశాధికారిగా కే.ఉష ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ధనలక్ష్మి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, కార్యదర్శి పెనగడం గురువయ్య పాల్గొన్నారు.



ఎన్నికైన లక్ష్మి, కవిత